బీరన్న ఆలయ ప్రతిష్ఠాపనోత్సవాలు



నీటిబిందెలతో ఆలయానికి తరలివెళ్తున్న కురమకులస్తులు

శంకరపట్నం: మండలంలోని ఇప్పలపల్లి గ్రామంలో బుధవారం బీరన్న ఆలయం ప్రతిష్ఠాపనలో భాగంగా గ్రామదేవతలకు కురుమ కులస్తులు జలాభిషేకం చేశారు. దోలు వాయిస్తూ గ్రామంలో బిందెలతో జలాభిషేకం చేసి, పూజలు చేశారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ జాతర



చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్‌లో ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి జాతర నిర్వహించారు. గౌడ కులస్తులు ఇంటికో బోనంతో డప్పుచప్పుళ్లు శివసత్తుల పూనకాల మధ్య బైండ్ల కళాకారుల ఆటపాటలతో ఊరేగించారు. ఆలయంలో బోనాలతో నైవేద్యం సమర్పించారు. అమ్మవారి ప్రాశస్త్యం వినిపించారు.

పెద్దమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే పూజలు



గన్నేరువరం: మండలంలోని గునుకుల కొండాపూర్ గ్రామశివారు చోక్కల్లపల్లిలో పెద్దమ్మ తల్లి జాతరలో భాగంగా బుధవారం పెద్దమ్మ తల్లి ఆలయంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు సన్మానించారు.

నియోజకవర్గ ప్రజలకు అండగా ఈటల

వీణవంక: కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం చేయించుకోలేని ప్రజలకు ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అండగా నిలిచి ఉచితంగా వైద్యం అందిస్తున్నాడని సింగిల్‌విండో డైరెక్టర్ కొలిపాక తిరుమల్ అన్నారు. మండలంలోని కోర్కల్ గ్రామంలో బుధవారం పలు సమస్యలతో బాధపడుతున్న 60 మందిని హైదరాబాద్‌లోని ఆర్‌వీఎం ఆసుపత్రికి ఎమ్మెల్యే ఈటల పంపించి ఉచితంగా వైద్యం చేయించారు. ఈ సందర్భంగా తిరుమల్ మాట్లాడుతూ.. కార్పొరేట్ ఆసుపత్రిలో ఉచితంగా అన్నిరకాల వైద్యపరీక్షలు, శస్త్రచికిత్సలు, మందులు, బస్సు సౌకర్యం కలిపించారని, నిరుపేదలకు ఉపయోగపడేలా మంచి కార్యక్రమం చేపట్టినందుకు ఈటలకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో అనిల్, దేవేందర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

క్లుప్తంగా

సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలి



మాట్లాడుతున్న ఎంపీపీ కొత్త వినీత

చిగురుమామిడి: సీజనల్‌గా వచ్చే వ్యాధులపై వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ప్రజలకు ఎప్పటికప్పుడు అవగాహన కల్పించాలని చిగురుమామిడి ఎంపీపీ కొత్త వినీతశ్రీనివాస్‌రెడ్డి కోరారు. బుధవారం చిగురుమామిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జన ఆరోగ్యసమితి సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమెమాట్లాడుతూ రానున్న వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని ఎప్పటికప్పుడు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. సమావేశంలో వైద్యాధికారి ధర్మనాయక్, పీఆర్ ఏఈ రవిప్రసాద్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్, డాక్టర్ అప్సానా, భారతి,కనుకయ్య, రఫీక్, హాజీబాబాతో పాటు పలువురు పాల్గొన్నారు.

ప్రశ్నించే గొంతులపై తప్పుడు కేసులు



మాట్లాడుతున్న రామచంద్రం

శంకరపట్నం: ప్రశ్నించే గొంతుపై ఎమ్మెల్యే రసమయిబాలకిషన్ తప్పుడు కేసులు పెడుతున్నాడని బీఎస్పీ రాష్ట్ర ప్రధానకార్యదర్శినిషాని రామచంద్రం ఆరోపించారు. మండలంలోని కేశవపట్నంలో బుధవారం బీఎస్పీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. కవి రచయిత, తెలంగాణ ఉద్యమకారుడు ఓరుగంటి శేఖర్‌పై ఎస్సీ ,ఎస్టీ, అట్రాసిటీ కేసును ఎమ్మెల్యే ఉపసంహరించుకోవాలన్నారు. ప్రశ్నించే గొంతులపై తప్పుడు కేసులు మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో జిల్లా ఇన్‌చార్జి మంద బాలయ్య, బోనగిరి ప్రభాకర్, వెంకన్నగౌడ్, భాస్కర్, రాజమల్లు, సిద్దు, కొయ్యడ సమ్మయ్య, సమ్మయ్య పాల్గొన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

చొప్పదండి: పట్టణంలోని ఐదో వార్డు ఇందిరానగర్‌లో అంబేద్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ బుధవారం శంకుస్థాపనచేశారు. మున్సిపల్ చైర్‌పర్సన్ గుర్రం నీరజ, ఏఎంసీ చైర్మన్ గడ్డం చుక్కారెడ్డి, వైస్‌చైర్మన్ చీకట్ల రాజశేఖర్, కౌన్సిలర్ బిజిలి అనిత, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు వెల్మ శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని జూపాక గ్రామంలో గంగిసెట్టి మధురమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు బుధవారం ట్రస్టు నిర్వాహకులు గంగిసెట్టి జగదీశ్వర్ అందించారు. కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ తోటరాజు, సర్పంచ్ గుగ్గిల అంకుస్, ఫీల్డ్ అసిస్టెంట్ తిరుపతి, వార్డుమెంబర్లు వెంకటేష్, సురేందర్‌రెడ్డి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

పౌరహక్కుల దినోత్సవం



ఇల్లందకుంట: మండలంలోని మల్యాల గ్రామంలో రెవెన్యూశాఖ ఆధ్వర్యంలో పౌరహక్కుల దినోత్సవాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సీనియర్ అసిస్టెంట్ రవీందర్ రావు మాట్లాడుతూ.. మూఢనమ్మకాలను వీడాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ గురుకుంట్ల సాంబయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.

నిఘా నేత్రాలపై నిర్లక్ష్యం

- పనిచేయని సీసీ కెమెరాలు?
- నిర్వహణ లోపమే కారణమంటున్న గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు
- ప్రజా విరాళాలతో 120 సీసీ కెమెరాల ఏర్పాటు
- లక్ష్యం నెరవేరని 'నేనుసైతం' కార్యక్రమం



కొత్త బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా



కూరగాయల మార్కెట్ వద్ద పనిచేయని సీసీ కెమెరా



సైదాపూర్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరా

సైదాపూర్: మండలంలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజల భాగస్వామ్యంతో మండలకేంద్రంతో పాటు గ్రామాల్లో మొత్తం 120 సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. అప్పటి కరీంనగర్ సీపీ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో 'నేనుసైతం' కార్యక్రమంలో పోలీసులు సర్పంచుల అధ్యక్షతన గ్రామసభలు నిర్వహించారు. సీసీ కెమెరాల ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఆధునిక టెక్నాలజీని విని యోగిస్తూ.. నేరాల నియంత్రణ, అసాంఘీక కార్యక లాపాలు అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఉపయోగపడతాయని పోలీసులు గ్రామసభల్లో వివరించారు. ప్రజల్లో చైతన్యం కల్పించడంతో ఎవరి గ్రామంలో వారే విరాళాలు సేకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించారు. ఈక్రమంలో కొన్నిరోజులు నిఘానీడ లో పల్లెలు నిర్భయంగా నిద్రపోయాయి. కొంతకా లం తర్వాత సీసీ కెమెరాల నిర్వహణ లోపంతో రూ.లక్షలు వెచ్చించి ఏర్పాటుచేసిన నిఘా నేత్రాలు పనిచేయకపోవడంతో విరాళాలు అందించిన నాయకులు, వ్యాపారులు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యం చేరుకోని 'నేనుసైతం' కార్యక్రమం..

అప్పటి సీపీ కమలాసన్‌రెడ్డి ఆదేశాలతో 'నేను సైతం' కార్యక్రమంలో మొదట మండలకేంద్రంలో సీసీ కెమెరాల ఏర్పాటుకు అన్ని గ్రామాల ప్రజాప్రతిని ధులు, రాజకీయ నాయకులతో అప్పటి సీఐ గౌస్ బాబా, ఎస్సై నూతి శ్రీధర్ సమావేశమై సీసీ కెమెరా ల ఆవశ్యకతను వివరించారు. స్వచ్ఛందంగా ప్రజల భాగస్వామ్యంతో ఆర్థిక వనరులు ఏర్పాటు చేసుకు నేందుకు విశ్రాంత ఉద్యోగులతో కమిటీవేశారు. వె న్కెపల్లి–సైదాపూర్ జంట గ్రామాల్లో తొలుత 10 కెమెరాలు ఏర్పాటుచేసి దీనికి అనుసంధానంగా పో లీస్‌స్టేషన్‌లో సీసీ పుటేజ్ ఏర్పాటుచేశారు. వీటి ఆ ధారంగా చిన్న చిన్న కేసులు త్వరగా పరిష్కారమయ్యాయి. దీంతో మండలంలోని 26 జీపీల్లో పోలీసులు గ్రామసభలు నిర్వహించి సీసీ కెమెరాలపై అవగాహన కల్పించారు. ఎగ్లాస్‌పూర్, గొడిశాల, జా గీర్‌పల్లి, వెన్నంపల్లి, రాయికల్, బొమ్మకల్, దుద్దెనపల్లి, సోమారం, ఆకునూర్, పెరుకపల్లి, ఘనపూర్, అమ్మనగుర్తి, రాములపల్లి, ఎల్లంపల్లి, గుజ్జులపల్లి, ఎలబోతారం, రాంచంద్రాపూర్ గ్రామాల్లో కూడా గ్రామస్తుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటుచేశారు. రెండేళ్లు మండలంలోని గ్రామాలు పూర్తిగా నిఘానీడలో ప్రశాంతంగా ఉన్నాయి. తర్వాత వర్షాలకు, కోతుల వింత చేష్టలకు ఒక్క కెమెరా కూడా పని చేయడం లేదని, కెమెరాల నిర్వహణ బాధ్యత లు ఎవరు చూడడం లేదని గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. సీసీ కెమెరాల నిర్వహణ గ్రామ పంచాయతీలు గానీ, పోలీస్‌శాఖ గానీ చేపట్టాలని, వెంటనే మరమ్మతులు చేయించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

పోలీసులు ఉన్నట్లే భావించాం



సీసీ కెమెరాల ఏర్పాటుతో కొన్నిరోజులు నేరాలు తగ్గాయి. నేరప్రవృత్తి గల వారు సైతం మారారు. ప్రస్తుతం అవి పనిచేయడం లేదని తెలిశాక నేరాలు మొదలయ్యాయి. గుప్తనిధుల తవ్వకాలతో పాటు అనేక రకాల నేరాలు జరుగుతున్నాయి. సీసీ కెమెరాలు రిపేర్ చేయించి, నిర్వహణాలోపం లేకుండా చూడాలి.

– చిక్కుల కిరణ్, ఎగ్లాస్‌పూర్

నిర్వహణ లోపం లేకుండా చూస్తాం



గ్రామస్తులు, ప్రజాప్రతినిధుల సహకారంతో మండల వ్యాప్తంగా 120 సీసీ కెమెరాలు ఏర్పాటు చేశాం. వ్యాపారులు, ఆర్థికంగా ఉన్నవారు ఇళ్లవద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి. వర్షాలు, కోతుల నిర్వాకంతో కెమెరాలు పనిచేయడం లేదు. నిర్వహణా లోపం లేకుండా ఎప్పటికప్పుడు రిపేరు చేయిస్తాం.

– జన్ను ఆరోగ్యం,ఎస్‌ఐ సైదాపూర్

వినోద్‌కుమార్‌ను కలిసిన లిడ్‌క్యాప్ కార్మికులు



వినతిపత్రం ఇస్తున్న లిడ్ క్యాప్ కార్మికులు

జమ్మికుంట: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్ లో జమ్మికుంట లిడ్‌క్యాప్ కార్మికులు కలిసి వినతిపత్రం బుధవారం అందించారు. జమ్మికుంట లిడ్‌క్యాప్(లెదర్‌పార్క్) పునరర్నిర్మించాలని కోరారు.స్పందించిన వినోద్‌కుమార్, లిడ్‌క్యాప్ ఎండీతో ఫోన్‌లో మాట్లాడి లేదర్‌పార్క్ మిషన్‌లను రిపేర్‌చేయించి, వినియోగంలోకి తేవాలని లెదర్‌పార్క్‌ను సందర్శించి, సమస్యలు పరిష్కరించాలని కోరారు. జమ్మికుంటలో మెగా లెదర్‌పార్క్ నిర్మించాలని సూచించినట్లు పేర్కొన్నారు. అరెపల్లి రాజేందర్,మొలుగూ రాజు, రామంచ రాజారాం, రాచపల్లి మహేశ్, చిట్యాల మొగిలి, అంతడుపుల కొమురయ్య, జంగా కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

వినోద్‌కుమార్‌ను కలిసి మాజీ ఎంపీటీసీ

వీణవంక: రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్‌ను కరీంనగర్‌లోని తన నివాసంలో మండలంలోని బేతిగల్–కనపర్తి గ్రామాల మాజీ ఎంపీటీసీ గొట్టిముక్కుల ప్రేమలత బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. గ్రామంలోని ఎస్సీకాలనీ నుంచి విద్యుత్ సబ్‌స్టేషన్ వరకు సీసీ రోడ్డు నిర్మించాలని 80శాతం మంది రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు ఈ దారిగుంగా వెళ్తున్నారని వినోద్‌కుమార్‌కు వివరించారు. చిరుజల్లులకే బురుదగా మారి ఇబ్బందులు పడుతున్నారని సీసీ రోడ్డు మంజూరు చేసి ఇబ్బందులు తొలగించాలని కోరామన్నారు. అధికారులతో మాట్లాడి రోడ్డువేసేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చినట్లు వారు పేర్కొన్నారు. అదేవిధంగా దశాబ్ది ఉత్సవాలపై చర్చించినట్లు వివరించారు.

క్రీడలతో మానసికోల్లాసం



విజేతలకు మెమొంటో అందిస్తున్న మేడిపల్లి

గంగాధర: క్రీడలలు మానసికోల్లాసంతో పాటు, వ్యక్తుల మధ్య స్నేహభావాని పెంపొందిస్తాయని టీపీసీసీ అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్‌చార్జి మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. మండలంలోని బూర్గుపల్లిలో వొడ్నాల యగ్నేశ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉమ్మడి కరీంనగర్ జిల్లాస్థాయి క్రికెట్‌టోర్నీ ముంగింపు కార్యక్రమానికి హాజరయ్యారు. క్రీడాకారులు గెలుపోటములను సమానంగా తీసుకోవాలని సూచించారు. కోనరావుపేట విజేత జట్టుకు రూ.50 వేలు నగదు, ట్రోఫీని, రన్నరప్‌గా నిలిచిన బూర్గుపల్లి జట్టుకు రూ.25 వేల నగదు ట్రోఫీని అందించారు. పోటీలు నిర్వహించిన యగ్నేశ్‌ను మేడిపల్లి సత్యం అభినందించారు. గాజుల రాకేశ్, దూలం వీరేశం, రవి, తిరుపతి, శ్రీనివాస్ తదితరు లు పాల్గొన్నారు.

రాష్ట్ర ఆవతరణ వేడుకలు విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ఎంపీపీ రాణి

హుజూరాబాద్‌రూరల్: రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో విజయవంతం చేయాలని ఎంపీపీ రాణి సురేందర్‌రెడ్డి కోరారు. బుధవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో రాష్ట్ర అవతరణ వేడుకల నిర్వహణపై సమీక్ష నిర్వహించారు. ఎంపీపీ మాట్లాడుతూ.. జూన్ 3 నుంచి ఉత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం ఉత్సవాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టలన్నారు. సమావేశంలో ఆర్డీవో హరిసింగ్, జెడ్పీటీసీ పడిదం బక్కారెడ్డి, ఏవో సునీల్‌కుమార్, ఎంఈవో కేతిరి వెంకట నరసింహారెడ్డి, సింగిల్ విండో చైర్మన్ సుగుణాకర్ రెడ్డి, జెడ్పీటీసీ బక్కారెడ్డి సింగిల్‌విండో చైర్మన్ సుగుణకర్‌రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు.

అభివృద్ధికి కేరాఫ్ పర్లపల్లి

- ఎమ్మెల్యే రసమయి బాలకిషన్
- పర్లపల్లిని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాం
- రూ.కోటి నిధులతో గ్రామంలో మల్టీపర్పస్ కామన్ కమ్యూనిటీ హాల్



పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బాలకిషన్

తిమ్మాపూర్: మానకొండూరు నియోజకవర్గంలోనే అన్నిగ్రామాల్లో అభివృద్ధికి కేరాఫ్‌గా పర్లపల్లి గ్రామం నిలుస్తుందని మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. పర్లపల్లి గ్రామాన్ని మరింత ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతామని బీఆర్ఎస్ ఎల్పీ కార్యదర్శి రమేశ్‌రెడ్డి, మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. పర్లపల్లిలో రూ.కోటి నిధులతో మల్టీపర్పస్ కామన్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. పర్లపల్లికి ఉత్తమ గ్రామపంచాయతీ అవార్డు రావడం ఆనందంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో ఈ గ్రామానికి రాష్ట్రస్థాయి అవార్డు వచ్చేలా కృషి చేస్తామన్నారు. గ్రామంలో పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం వైద్య ఖర్చుల నిమిత్తం మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ మాదాడి భారతి, బీఆర్ఎస్ఎల్పీ కార్యదర్శి మాదాడి రమేశ్‌రెడ్డి, మండల అధ్యక్షుడు రావుల రమేశ్, ఎంపీటీసీ ముప్పిడి సంపత్‌రెడ్డి బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ ల్యాగల వీరారెడ్డి, ఆత్మకమిటీ చైర్మన్ పాశం అశోక్‌రెడ్డి, రైతుసమితి మండల అధ్యక్షుడు సాయిళ్ల కొమురయ్య, ఉపసర్పంచ్ సుద్దాల రాజేశ్, గ్రామ అధ్యక్షుడు తాటిపల్లి చంద్రమౌళి, వార్డు సభ్యులు, గ్రామస్తులు, పాల్గొన్నారు.

పొగాకు నిర్మూలన దినోత్సవ ర్యాలీ



అవగాహన కల్పిస్తున్న వైద్య బృందం

ఇల్లందకుంట: మండలకేంద్రంలో ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ తులసీదాస్ ఆధ్వర్యంలో బుధవారం పొగాకు నిర్మూలన దినోత్సవం సందర్భంగా ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు, గుట్కా, తంబాకు, బీడి, సిగరేట్లు వాడకంతో కలిగే అనర్థాలపై వివరించారు. కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్‌రెడ్డి, సంజీవ్‌కుమార్, రాజు,రజిత, మమత పాల్గొన్నారు.

జమ్మికుంట: మండలంలోని వావిలాల పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సనాజవేరియా పర్యవేక్షణలో ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రం వైద్యబృందం సభ్యులు పొగాకు నిర్మూలన దినోత్సవం సందర్భంగా ధూమపానంతో కలిగే అనారోగ్య సమస్యలు, నష్టాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. వైద్యులు అపర్ణ, సంధ్యారాణి, కార్తీక్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శంకర్‌రెడ్డి, సూపర్‌వైజర్స్ రత్నకుమారి, స్వరూప, అరుణ ఆరోగ్యశాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


మొక్కజొన్న కొనుగోలు కేంద్రం సందర్శన

జమ్మికుంట: నూతన వ్యవసాయ మార్కెట్‌లో మా ర్క్‌ఫెడ్ ద్వారా ఏర్పాటుచేసిన మొక్కజొన్న కొనుగో లు కేంద్రాన్ని బీఆర్ఎస్ నాయకులు, మాజీ మార్కె ట్ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి బుధవారం సందర్శించారు. మొక్కజొన్న రైతులను కలిసి సమస్యలు తెలుసుకుని భరోసా కల్పించారు. మార్క్‌ఫెడ్ అధికారులతో మాట్లాడి మొక్కజొన్నలను వెంటనే కొనుగోలు చేయాలన్నారు. రైతులు దళారులను నమ్మిమోసపోవద్దని , మార్కెట్ యార్డులోనే ఉత్పత్తులను అమ్ముకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌వీ నాయులు ఆవుల తిరుపతి మార్కె ట్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్ర అభివృద్ధి

వీణవంక: సీఎం కేసీఆర్‌తోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మాసాడి మాధవరావు అన్నారు. మండలంలోని బేతిగల్ గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. రైతుల ఇబ్బందులను గమనించి రైతుబంధు, రైతు బీమా వంటి సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. రైతు బీమాను 65 ఏళ్ల వరకు పెంచితే చాలా మంది రైతులకు ప్రయోజనం చేకూరుతుందని దీనిపై పునరాలోచించాలని కోరారు.

వ్యక్తిగత శుభ్రతతోనే ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న అధికారులు

తిమ్మాపూర్: వ్యక్తిగత శుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని సీడీపీవో సబిత అన్నారు. గ్రామపంచాయతీ, యూనిసెఫ్, ఐసీడీఎస్ ఆధ్వర్యంలో తిమ్మాపూర్ గ్రామంలో కిశోర బాలికలకు, మహిళలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ దుండ్ర నీలమ్మ 50 మంది మహిళలకు ఐసీడీఎస్ ఆధ్వర్యంలో శానిటరీ కప్పులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శ్రీలత, మిషన్ శక్తి డీస్ట్రిక్ కోఆర్డినేటర్ శ్రీలత, గుర్రం అఖిల్, పంచాయతీ కార్యదర్శి కె.మహేందర్‌రావు, రవీందర్, అనిత, అంగన్‌వాడీ టీచర్లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, కిశోర బాలికలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయండి

శంకరపట్నం: దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని ఎంపీడీవో బషీరోద్దీన్ సూచించారు. మండల పరిషత్‌కార్యాలంలో బుధవారం పంచాయతీ కార్యదర్శులు, ఏఈవోలు, పశుసంవర్ధక శాఖ సిబ్బంది, రైతుసమ్వయ కర్తలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం ఏర్పాటుచేసిన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో ఏవో శ్రీనివాస్, పశుసంవర్ధకశాఖ అధికారి భాగ్యలక్ష్మి, తదితరులు ఉన్నారు.

చిన్నారుల పెరుగుదలపై ప్రత్యేక దృష్టి

మానకొండూర్: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారుల పెరుగుదలపై టీచర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూపర్‌వైజర్ అరుణ సూచించారు. మండలంలోని చెంజర్ల గ్రామంలో చెంజర్ల సెక్టర్ మీటింగ్ బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రికార్డుల నమోదు పరిశీలించి పలు సూచనలు చేశారు. చిన్నారులకు బాలామృతం అందించాలని ఎప్పటికప్పుడు చిన్నారుల బరువు తూకం వేయాలన్నారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

పరామర్శ...

హుజూరాబాద్‌రూరల్: మండలంలోని తుమ్మనపల్లికి చెందిన అన్నాడి రవీందర్‌రెడ్డి తల్లి అన్నాడి రాజవ్వ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని బీఆర్ఎస్ యువ నాయకుడు వొడితెల ప్రణవ్ పరామర్శించారు. మృతికి గల కారణాలను కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు.

బీఆర్ఎస్ గ్రామకమిటీ ఎన్నిక

వీణవంక: వీణవంక బీఆర్ఎస్ గ్రామ కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ పాడి కౌశిక్‌రెడ్డి ఆదేశాలతో సర్పంచ్ నీలకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో గ్రామ అధ్యక్షుడిగా తాళ్లపల్లి మహేశ్‌గౌడ్‌ను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా మహేశ్ మాట్లాడుతూ.. తన నియామకానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఓరెం భానుచందర్, గెల్లు మల్లయ్య, రెడ్డిరాజుల రవి, రాజేందర్, సంపత్, ఓరెం క్రాంతి, ఓరెం మధు తదితరులు ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ గ్రామకమిటీ ఎన్నిక

రామడుగు: మండలంలోని దత్తోజీపల్లి గ్రామ ఎమ్మార్పీఎస్ నూతన కమిటీని ఏర్పాటుచేసినట్లు ఎమ్మార్పీఎస్ చొప్పదండి నియోజకవర్గ ఇన్‌చార్జి తడగొండ శంకర్ తెలిపారు. అధ్యక్షుడిగా లంక హరిబాబు, ఉపాధ్యక్షుడిగా కోడూరి నవీన్ కమిటీని నియమించినట్లు తెలిపారు. జూన్ 5న కరీంనగర్‌లో నిర్వహించే మిషన్ 50లో భాగంగా గో టూ విలేజ్ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు.

దేశాయిపేటలో బీరన్న పట్నాలు

చొప్పదండి: మండలంలోని దేశాయిపేటలో బీరన్న పట్నాలు నిర్వహించారు. ఐదేళ్లకోసారి నిర్వహించే ఉత్సవాల్లో భాగంగా బుధవారం గ్రామస్తులు స్వామివారికి బోనాలు సమర్పించారు. ఆలయంలో ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ ప్రత్యేక పూజలు చేశారు. టీఆర్ఎస్ నాయకులు, కుర్మ సంఘం నాయకులు వెంట ఉన్నారు.

బీఆర్ఎస్ వార్డుకమిటీ ఎన్నిక



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: మున్సిపల్ పరిధిలోని పలువార్డుల్లో మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో వార్డుకౌన్సిలర్ల అధ్యక్షతన బీఆర్ఎస్ వార్డు అధ్యక్షుల నియామకం బుధవారం చేపట్టారు. 25 వార్డు అధ్యక్షుడిగా నవ్వుల శ్రీనావాసచారి, 9వవార్డు అధ్యక్షుడిగా పొనగంటి సురేశ్, 11వ వార్డు అధ్యక్షుడిగా ఆకుల నారాయణను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు బచ్చు మాధవి, పొనగంటి రాము, బిట్ల కళావతి సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.